# చెప్పుకోండి చూద్దాం!

**- కూర్పు: శ్రీనివాసరావు అయినాపురపు.**

1. '**థేమ్స్**'నది ఏ దేశములో ప్రవహిస్తోంది?
2. '**మై మ్యూజిక్, మై లవ్**' ను ఎవరు వ్రాసారు?
3. '**కాండ్లా**' అనే రేవు పట్టణము ఎక్కడ ఉన్నది?
4. '**XCIX**' అనే రోమను సంఖ్యయొక్క విలువ ఎంత?
5. '**బార్బడోస్**' దేశ రాజధాని ఏది?
6. '**పోమోలజీ (Pomology)**' అనేది దేనికి సంబంధించినది?
7. ఒక **టెరాబైట్ (Terabyte)** అంటే ఎన్ని బైట్‌లకు (byte) సమానం?
8. '**క్యూరియమ్ (Curium)**' యొక్క సంకేతం (symbol) ఏమిటి?
9. '**అలగ్జాండర్ ప్లెమింగ్**' ఏ రంగంలో ప్రముఖుడు?
10. '**ఆంపియర్ (Ampere)**' అనే పదము ఏ శాస్త్రానికి సంబంధించినది?

సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ **జూన్ 15.** మీ సమాధానములు క్రింది చిరునామాకు తపాలా ఉత్తరము ద్వారా గాని, ఎలక్ట్రానిక్ మైలు (e-mail) ద్వారా గాని పంపవచ్చు.

**Mailing Address:**
**Editor, Sanghamitra,**
**12176 Vivacite Walk, Apt. B,**
**Saint Louis,**
**MO 63146.**

**e-mail : susri@sanghamitra.org or ainapura@yahoo.com**

## దోషాలు - దోసెలు

*ఒక సాధువు సత్వగుణప్రధానమైన వంటకముల గురించి తెలియజేస్తున్నాడు. సభకు హాజరైనవారిలో ఒక తిండిపోతు కూడా ఉన్నాడు. సాధువు వంటకములను గురించి తెలియజేస్తూ - "మనము తినే వంటకాలలో మూడు రకములైన దోషాలు ఉంటాయి" అన్నాడు. వెంటనే ఆ తిండిపోతు ఆ సాధువును సమీపించి, "అయ్యా! స్వామి! నాకు మూడు కన్నా ఎక్కువ దోసెలను గురించి తెలుసును" అంటూ వరుసగా "రవ్వదోసె, మషాలా దోసె, ప్లైన్ దోసె, ఎం.ఎల్.ఏ దోసె, ఉల్లిదోసె, ..." అని ఏకరువు పెట్టాడు.*

***మనము ఎవరైనా చెప్పేది విన్నప్పుడు - మనకు నచ్చిన విషయములపైనే దృష్టి నిలుపుతాము, కాని వారు చెప్పే సత్యమును తెలుసుకోము.***